# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 24 జూన్, 2024 | పేజీలు : 04





**హరీష్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి**

# అక్రమ ఇటుక బట్టీలపై తనిఖీలు కరువు





అక్రమంగా రాగడి మట్టి, చెట్ల తరలింపు

పట్టించుకోని అధికారి యంత్రాంగం

పంచాయతీ, మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి

**ప్రజాపక్షం /వర్ధన్నపేట:** అక్రమ ఇటుక బట్టి లపై పర్యవేక్షణ కరువైపోయింది. వర్ధన్నపేట నియోజకవర్గం లోని ఐనవోలు మండలం పున్నేలి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇటుక బట్టీల నిర్వహణ ఇష్టారాజ్యంగా సాగుతోంది. గ్రామ పంచాయతీలకు చె ల్లించాల్సిన రాయితీకి ఎగనామనం పెడుతూ నిర్వాహకులు యథేచ్ఛగా బట్టీలు కొనసాగిస్తున్నారు. ఇందుకు చెరువులు, కుంటల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఐనవోలు మండంలో ఆయా గ్రామలో దాదాపుగా 10 కి పైగా ఇటుక బ ట్టీలు నిర్వహిస్తున్నారు. అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా బట్టీలు ఏర్పాటు చేశారు. దీంతో ప్రభుత్వ ఆ దాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే తయారు చేసిన లెక్కల ప్రకారం పంచాయతీకి రాయల్టీ చెల్లించాల్సి ఉంటుందని గ్రామ పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. లక్ష ఇటుకలు తయారు చేసే బట్టీల నిర్వాహకులు ట్రేడ్ లైసెన్స, వ్యాపార పన్ను క ట్టాల్సి ఉంటుంది. ఆపై తయారు చేసిన ఇటుకలను కాల్చేందుకు పొల్యూషన అధికారులతో అనుమతి పొందాలి. గ్రామ పంచాయతీ తో పాటు రెవెన్యూ, ఇరిగేషన, భూగర్భ, అటవీశాఖ అనుమతి పొందాల్సి ఉంటుంది. అయితే ఇటుక బట్టీల నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆరోపణలున్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 3 బట్టీలు బండౌత పురం గ్రామ పంచాయతీ గ్రామాల్లో 1కి ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. లక్షల్లో ఇటుకలు తయారవుతున్నా రాయ ల్టీ చెల్లించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారు లు స్పందించి ఇటుక బట్టీలపై తనిఖీలు నిర్వహించి, మున్సిపల్, గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని సమకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇటుక బట్టీలపై అధికారులు తనిఖీలు కరువు**

ఇటుక బట్టీలపై సంబంధిత ఆయా శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. పోయిన గురువారం రోజు ప్రజాపక్షం పత్రికలో ఇతిక బట్టి సూర్యులకు ఎదురులేని శీర్షికతో వార్త ప్రచురితం చేసిన సంగతి విధితమే అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఇటుక బట్టిలపై పర్యవేక్షణ చేయలేదు. ఇదేమిటో కానీ ఇటుక బట్టి అక్రమార్కుల వద్దకు అధికారులు పర్యవేక్షించకపోవడమే కాకా కనీసం కన్నెత్తి చూసిన పాపాన లేదు.

**జిల్లా ఉన్నత అధికారులు ద్రుష్టి సారించాలి**

అక్రమ ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి అక్రమ దందా నిర్వహిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

**ప్రజాపక్షం/చిట్యాల :** దేశములో నిజాం పాలకుల కర్కసత్వానికి వ్యతిరేకంగా పోరాడి వారి అరాచకాలను రూపుమాపి దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని అనేకమంది అమరుల త్యాగాలు గల 100 సంవత్సరాల చరిత్రను గలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ ఆవరణంలో ఆదివారం సిపిఐ మండల మహాసభను సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు పసరగొండ మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో సిపిఐ ఆధ్వర్యంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర సిపిఐ ఎర్ర దండుదేనని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నీట్ పరీక్ష ఫలితాలను రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పేదలకు ఉచిత పథకాల కంటే విద్య వైద్యం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. మండలంలో భూమిలేని నిరుపేదలు పోడు భూములు కొట్టుకున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల సమస్యల కోసం సిపిఐ పార్టీ మండల మహాసభ ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు సొతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజ్ సతీష్, ముకుంద రెడ్డి, మామిడి చెట్టు నారాయణ, తిరుపతి, లక్ష్మయ్య, సంపత్, ఓదన్న, వివిధ గ్రామాల నుండి వచ్చిన సిపిఐ పార్టీ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు, మహిళ కామ్రేడ్స్ పాల్గొన్నారు.




## అడవులను నరుకుతుంటే అధికారులు ఎక్కడ?



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** పర్యావరణం బాగుండాలంటే అడవులు బాగుండాలి అడవులు బాగుండాలంటే భవిష్యత్తులోని భావితరాల వారికి అందమైన ప్రకృతిని బహుమతిగా ఇవ్వగలుగుతాం. కానీ అడవులను పోడు భూముల పేరుతో సాగు చేసుకోవడానికి అడవులను నరికి వేస్తుంటే అరికట్టాల్సిన అధికారులు, కనిపెట్టాల్సిన అధికారులు కంటికి కనబడకుండా పోవడం వల్లనే పోడు భూముల పేరుతో ప్రజలు అడవులను నరికి పోడు నష్టం చేస్తున్నారు. గోవిందరావుపేట మండలంలోని ముత్తాపురం గ్రామ శివారులో గల అడవిలో గత కొన్ని నెలల నుండి అడవులు నరికి సాగు చేస్తున్న అధికారులు ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని చట్టం ఏమైనా చుట్టంలా చోద్యం చూస్తున్నాదా? పస్రా నుండి మేడారం వరకు, పస్రా నుండి తాడ్వాయి వరకు గ్రామాల చుట్టు దట్టమైన అడవులు అల్లుకొని ఉన్న అడవుల మధ్యలో ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు నరికి సాగు చేసుకుంటు ఉన్న కనిపెట్టాల్సిన ఫారెస్టు అధికారులు ఇంత వరకు కనిపెట్టకపోవడం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేది అందరిని విస్మయానికి గురి చేస్తున్నది. అడవులను కాపాడాల్సిన ఫారెస్టు ఆఫీసర్లు ప్రతి రోజు విధులకు వెళ్లే బీట్ ఆఫీసర్లు, రేంజ్ ఆఫీసర్లు ఇలా దశల వారీగా డ్యూటీలు చేస్తున్న అడవులను ఇష్టారాజ్యంగా నరికేస్తున్న వారు విధులు ఎక్కడ చేస్తున్నారు లేక చోద్య చూస్తున్నారా అని అర్థం కాని ప్రశ్న. ఇకనైనా అధికారులు తమ తమ పరిధిలో విధులు సక్రమంగా చేస్తే అడవులను రక్షించవచ్చని భావితరాల వారికి అడవుల వలన పర్యావరణాన్ని రక్షించి ఇవ్వవచ్చని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వాహన తనిఖీలు



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** మండలంలోని చిన్నబోయినపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్కె తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, పరిశీలించి అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు పక్కన తమ వాహనాలను నిల్పరాదని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఏటూరు నాగారం వై జంక్షన్ 163 వ జాతీయ రహదారి వద్ద రోడ్డుకు ఇరువైపున ఇసుక లారీలు ఇతర వాహనాలు నిల్పకూడదని, తమ వాహనాలను ఇష్టం వచ్చినట్లు నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా రహదారి పక్కన నో పార్కింగ్ ట్రైల్లను ఏర్పాటు చేసి రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓం ప్రకాష్‌కు అరుదైన గౌరవం



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన పోలీసు శాఖలో అత్యుత్తమ సేవను కనపరిచిన పోలీసు వారికి ఇచ్చే సేవ పథకములను ఎంపికలో భాగంగా కఠిన సేవ పథకమునకు మంగపేట మండలం బుచ్చంపేట గ్రామ మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు తనయుడు పగిడిపల్లి ఓం ప్రకాష్ ఆర్ఎస్ఐ 2018 బ్యాచ్ భద్రాద్రి కొత్తగూడెంలో విధులు నిర్వహిస్తున్నాడు. పోలీస్ శాఖలో అతను చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం కఠిన సేవ పథకముకు ఎంపిక చేయగా తెలంగాణ ప్రభుత్వం చేత కఠిన సేవ అందుకునే మండలనికి చెందిన పగిడిపల్లి ఓంప్రకాష్ అర్ఎస్ఐ కి వివిధ రాజకీయ పార్టీలు కులసంఘాలు మేధావులు ప్రముఖులు మండల గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న హేమచలం



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో స్వయంబుగా వెలసిన శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో ఆదివారం సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో స్వామివారి దర్శనం కొరకు దూర ప్రాంతాల నుండి వచ్చారు ఆలయ అర్చకులు రాఘవ చార్యులు రాజశేఖర్ శర్మ గర్భాలయంలో స్వామి వారికీ వారి పేరు మీద అర్చనలు చేసి స్వామి వారి విశిష్టత వివరించి తధానంతరం అశ్విర్వచనం చేసి తీర్థప్రాసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్న దాన కార్యక్రమం మంచినీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు ఆలయ ఈఓ మహేష్ చేశారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో రాజకీయ విమర్శలు

### స్థానిక నాయకుల అభ్యంతరంతో స్టేజీ దిగి వెళ్లిన జడ్‌పి చైర్మన్ సుధీర్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గాంధీనగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. విగ్రహ ఆవిష్కరణ వేడకలలో మంత్రి పొన్నం ప్రభాకర్, హనమకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. మంత్రి ప్రసంగించిన అనంతరం జడ్‌పి ఛైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు దళితబంధు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 12లక్షలు దళితబంధు ఇస్తామని అందరినీ అయోమయంలో పడేసిందని వ్యాఖ్యనించారు. ఈ వ్యాఖ్యల పట్ల స్థానిక కాంగ్రెస్ నేతలు, సభకు హాజరైన నాయకులు అభ్యంతరం వ్యక్తంచేసారు. ఇది రాజకీయ సభకాదని, ఏదైనా ప్రశ్నించాలంటే మరో వేదిక చూసుకోవాలని చెప్పిన ఆయన వినకపోవడంతో కొంతసేపు గందరగోళం పరిస్థితి ఏర్పడింది. సభలో గందరగోళ పరిస్థితిని అదుపుచేసేందుకు ప్రయత్నించిన పోలీసులు ఆయనను అక్కడ నుండి కిందకు దింపి పంపించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సభలో రాజకీయాలు మాట్లాడి ఆందోళనకు కారణమైన జడ్‌పి ఛైర్మన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గజ్జెల సురేష్ డిమాండ్ చేసారు.

## రెండు సంఘాలు కలిస్తేనే సమస్యలు పరిష్కారం

### సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గణేష్ నాయక్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రెండు సంఘాలుగా కాకుండా ఓకే సంఘంగా ఏర్పడితేనే ఉద్యోగ సమస్యలు పరిష్కారం అవుతాయని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం భూపాలపల్లి అధ్యక్షుడు భూక్య గణేష్ నాయక్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గణేష్ నాయక్ మాట్లాడుతూ, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం కొంతమంది స్వలాభం కోసం రెండు సంఘాలుగా మారిందని, సింగరేణి సీఎం డి.బలరాం నాయక్, ఎస్సీ, ఎస్టీ నేషనల్ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ లను కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. వారు కూడా స్పందించి మీ రెండు వర్గాలను ఒకే సంఘంగా చేయడం కోసం కృషి చేస్తామని వారు మాట ఇచ్చినట్టుగా తెలిపారు. వారి మాటలను ఖాతరు చేయకుండా ఇష్టం వచ్చినట్టుగా మందమరిలో మరో సంఘం కమిటీ వేసి రెండు గ్రూపులుగా విడిపోయారని అన్నారు. ఇలా రెండుగా విడిగిపోవడం దుర్మార్గం మైన చర్య అని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. మార్చి9న కొత్తగూడెంలో సింగరేణి గిరిజన సంక్షేమ సంఘం మీటింగ్ జరిగిందని అందులో అందరూ కలవాలని నిర్ణయం కూడా చేయడం జరిగిందని, అయినా మళ్లీ రెండుగా విడిపోవడం సరైనది కాదని, రెండు సంఘాలు ఐక్యంగా ఉండి అన్ని సమస్యలను సాధించుకుంటామని తెలిపారు. ఏకపక్షంగా కాకుండా రెండు సంఘాలు ఒకటిగా ఏర్పడి ఎన్నికల ద్వారా అధ్యక్షున్ని మళ్లీ ఎన్నుకుందామని గణేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కరించేందుకు రెండు సంఘాలు ఒకే వేదికపై కే రావాలని కోరారు. ఈ సమావేశంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అజ్మీర శంకర్ నాయక్, బుర్ర రాం బాబు, రూప్ సింగ్ నాయక్, అజ్మీర శంకర్ నాయక్, ఇస్లావత్ మోతిలాల్ నాయక్, బానోత్ వీరన్న నాయక్, బాదావత్ వీరు, సహా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మీడియా వాస్తవాలు రాయాలి



### కెయు దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : :** మీడియా వాస్తవాలు రాయాలని కేయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కాకతీయ విశ్వ విద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెస్ వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూర విద్యా కేంద్రంలోని జర్నలిజం విభాగంలో 2022224 విద్యా సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కేయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలను ఉన్నతి ఉన్నట్లుగా రాయాలన్నారు. జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్‌తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్‌తో పాటు దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించుకునేలా సంబంధిత దూరవిద్యా కేంద్రం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డు చేయడంతో పాటు ఎడిటింగ్ చేయడంతో పాటు మీడియాలో వచ్చే వార్తలను రికార్డ్ చేసి ఎడిటింగ్ చేసే ప్రక్రియలో మెళకువలు నేర్చుకోవాలన్నారు. దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు, పరిణామాలను ఆకలింపు చేసుకొని వాస్తవాల ప్రతిపదికన వార్తలు రాయాలన్నారు. జర్నలిజం కోర్సు ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని సమాజం పట్ల జర్నలిస్టుల నిషిత దృష్టికి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని, ప్రతీ సంవత్సరం 15 మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ లభిస్తుందన్నారు. కేయూ జర్నలిజం విద్యార్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. రెగ్యులర్, దూర విద్యా కేంద్రాల్లో జర్నలిజం కోర్సుల్లో అడ్మీషన్లు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూరవిద్యా కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్, మానస, శివకృష్ణ, అన్నపూర్ణతోపాటు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో ఖాళీలను సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు ఎస్సీ హాస్టల్‌లో గల ఖాళీలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ హాస్టల్‌లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు వంద మంది విద్యార్థులు ఉండేందుకు సౌకర్యం ఉందని, ఇందులో 70 మంది ఎస్సీ విద్యార్థులు, అంగ వికలాంగులకు 12 మందికి, ఎస్టీ విద్యార్థులకు 5గురికి, బీసీ వారికి 9 మందికి, ఓసీ వారికి 4 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మొత్తం ఎస్సీ హాస్టల్‌లోని వంద సీట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలో సార లక్ష్మి మృతి చెందగా వారికుటుంబాన్ని వేలేరు గ్రామమాజిఉపసర్పంచ్ వేలేరు కాంగ్రెస్ పార్టీ యూత్ మండలఅధ్యక్షుడు ఎండి సద్దాంహుస్సేన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించి తక్షణ సహాయంగా దహన సంస్కారాలకు 3000/వేల రూపాయలు ఆర్థికసహాయం అందించి వారికుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని భరోసకల్పించారు ఈకార్యక్రమంలో భైరి అనిల్,అక్కల శంకర్,అక్కల ప్రశాంత్,జెట్టి అరవింద్,అజయ్,శ్రీకాంత్,మహేందర్,క్రుపాసాగర్,శంకర్,రాజేశ్,రమేష్,సలీం,రఫీ తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ నగరంలోని ఉర్సు కరీమాబాద్‌కు చెందిన శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల 198485 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 90 మంది విద్యార్థులు నాని గార్డెన్స్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు న్యూ కౌటిల్య స్కూల్ యాజమాన్యం కోడెం శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఉపాధ్యాయ బృందం గౌరవించే అదృష్టం లభించడం సంతోషంగా ఉందన్నారు. 40 ఏళ్ల తరువాత అందరూ పాత మిత్రులు కలుసుకోవడం, చిన్న ప్లిలల వలే బాల్యంలో జరిగిన విషయాలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు అందరినీ సమీకరించడం ఎంతో మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భలబద్ర అశోక్, కోడెం శ్రీధర్, పిన్నరాజు, దేవసాని శ్రీరామ్మూర్తి, గట్టు రమణ తదితరులు సమన్వయకర్తలుగా వ్యహరించినట్లు కోడెం శ్రీధర్ తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధర్మవరపు బిక్షపతి



**ప్రజాపక్షం/కొడకండ్ల:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ధర్మవరపు బిక్షపతి నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డి, మండల పరిశీలకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బొబ్బల రమణారెడ్డి, హనుమాండ్ల తిరుపతిరెడ్డి, గంజి ప్రసాద్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్‌లకు ధన్యవాధాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంత కృషి చేస్తానని తెలిపారు.

## కరెంట్ షాక్ తో కాడెద్దు మృతి

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని బావు సింగ్ పల్లి గ్రామానికి చెందిన బండి కర్రే ఓదెలు అనే రైతు కు చెందిన దుక్కిటేద్దు కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు దాని విలువ ఒక లక్ష రూపాయలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే బావుసింపల్లి గ్రామానికి చెందిన కర్రే ఓదెలు అనే రైతు ఆదివారం ఉదయాన్నే ప్రత్తి విత్తనాలు వేసేందుకు సిద్ధమై కాడెద్దులను కట్టి అచ్చు తోలుతున్న క్రమంలో అనుకోకుండా విద్యుత్ వైరు స్తంభం నుండి తెగి క్రింద పడి ఒక ఎద్దు విద్యుత్ షాక్కుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు ఓదెలు తెలిపారు. పక్కనున్న ఇంకో ఎద్దు రైతు ప్రాణాపాయం నుండి బయటపడినట్లు ఆయన తెలిపారు. ఎద్దు విలువ లక్ష రూపాయలు ఉంటుందని సంబంధిత అధికారులు ప్రభుత్వం రైతునైన నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

**ఏటూరునాగారం:** మండలం లోని గార వెంకటేశ్వర్లు రాంనగర్ (కోయగూడా ఎల్లాపూర్) కి చెందిన పాడి గేద. రూ.80000 విలువ వరి పొలాలలోకి మేతకు వెళ్లిన పాడి గేదే పొలాలలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్లకు విద్యుత్ సరఫరా కావడంతో వాటికి తగిలి పాడి గేదే మృతి, చెందడం జరిగిందని బాధితులు బోరున విలపిస్తున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో గుండు మల్లయ్య అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎంఆర్పీఎస్ మండల నాయకులు వేచరేణి వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మేడి రాజు, ముఖ్య నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి వారి కుటుంబానికి 25కేజీల బియ్యం, రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంఆర్పీఎస్ మండల నాయకులు ఎర్రోళ్ల రాజు, ఎర్రోళ్ల కనకయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల యాదగిరి, గుర్జకుంట గణేష్, కొమ్ము ఆనందం, మోత్కుపల్లి రాజు, బోడమల్లి దానేలు, మర్రి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలో తిమ్మంపేట లో జన సంఘ్ పార్టీ (బిజెపి) వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పల్నాటి సతీష్ వారు మాట్లాడుతూ దేశంలో ఒకే జెండా ఒకటే చట్టం ఉండాలని కొట్లాడిన వ్యక్తిని అప్పటి కాంగ్రెస్ పార్టీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని జైల్లో పెట్టి హింసించిన కూడా జైల్లో రచనలు వ్యాసాలు దేశం కొరకు రాస్తూ జైల్లోనే మరణం పొందారు అలాంటి మహనీయుడుని స్మరించుకొంటూ నివాళులు అర్పించుకోవడం అనవాయితీ అని కొనియాడారు.ప్రధాన కార్యదర్శి చల్ల రాంకీ, గోమాసు సావిత్రి యాట సుధాకర్, భిక్షపతి, లింగంపెల్లి శ్రీనివాస్, గుండు రాజేష్ పాల్గొన్నారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదునీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో ప్రజల సమస్యలు తెలుసుకునే దిశగా ఆదివారం ఏటూరు నాగారం మండలంలోని గోగుపల్లి గ్రామంను ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్కే తాజుద్దీన్ లు సందర్శించడం జరిగింది. గోగుపల్లి ప్రజలతో మాట్లాడిన సిఐ, ఎస్ఐ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వారు ప్రదానంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వర్షాకాలం వస్తున్నందున శిధిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివాసం ఉండకూడదన్నారు. వర్షాలకు గోడలు పూర్తిగా తడిసిపోయి కూలిపోయే ప్రమాదం ఉందని, తడిసిన గోడలు కరెంటు పోల్స్. ముట్టుకోవద్దన్నారు. మలేరియా గాని ఇతర జ్వరాల పట్ల జాగ్రత్తలు వహించాలని అవసరమగు మందులను కనీస అవసరాలు సమకూర్చే విధంగా కృషి చేస్తామన్నారు. స్వార్ధ ప్రయోజనాల కోసం అసాంఘిక శక్తులు గుత్తి కోయ గుడాల అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి బలి చేస్తున్నారని, ప్రతి ఒక్కరు ఈ విషయాన్నీ గమనించి అసాంఘిక శక్తులకు ఎవరు కూడా ఆశ్రయం ఇవ్వొద్దని కొత్త వ్యక్తులు తమ గూడాలకు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆదివాసీ ప్రజలకు పోలీసులు ఎప్పుడూ తోడుగా ఉంటారునీ, పోలీసులకు శాంతి భద్రతలపరిరక్షణకుప్రజలందరూసహకరించాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఏజెన్సీ గ్రామీణ ప్రాంత యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, విద్య వైపు సాగాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఎవరు కూడా దూరం కావద్దని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ తమ ధ్యేయమని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రానున్న వర్షాల కారణంగా జంపన్న వాగు పొంగి వాగు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది అలాంటి సమయంలో ఎవరు కూడా సమీప అటవీ గ్రామాల వైపు వాగుల వైపు వంకల వైపు వేటకు వెళ్ళవద్దు. గ్రామస్తులకు తగు సూచనలు చేశారు. ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, సివిల్ సిఆర్పిఎఫ్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన బాల్‌బ్యాడ్మింటన్ క్రీడలు



**ప్రజాపక్షం/గణపురం:** యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు ఆదివారం ముగిసాయి. ఫైనల్ క్రీడలు మండల కేంద్రానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ టీం క్రీడాకారులకు బహుమతులను బాల్ బ్యాడ్మింటన్ గౌరవ అధ్యక్షుడు మాడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య బహుమతులను ప్రధానం చేశారు. వివిధ గ్రామాల నుండి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొనగా ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ దశల నుండి ఫైనల్ క్రీడలో మండల కేంద్రానికి చెందిన టీం, నైన్ పాక టీం చేరగా మండల కేంద్రానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ బహుమతిని, నైన్ పాక క్రీడాకారులు ద్వితీయ బహుమతి సాధించారు. టోర్నమెంట్ కు హాజరైన క్రీడాకారులకు అన్నదానం దాతగా కంచర్ల సతీష్,బహుమతుల దాతగా మండల బిజెపి అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య చేయూత అందించారు. గెలుపొందిన క్రీడాకారులకు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులిచ్చారు. జిట్టబోయిన సాంబయ్య మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో క్రీడల నిర్వహణ కోసం చేయూత అందించామని తెలిపారు.

## అత్యాధునిక హంగులతో శిఖోర

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని ఆర్వీఎస్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా జిల్లాలోనే మొట్టమొదటిసారిగా అత్యాధునిక హంగులతో ఏర్పాటుచేసిన శిఖోర ఉమెన్స్ బ్యూటీ ప్లార్‌ను ఆదివారం కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర ముఖ్య అతిథిగా విచ్చేసి పార్లర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం బ్యూటీ పార్లర్‌లో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటుచేసిన మిషన్‌లను ఆమె పరిశీలించారు. పార్లర్లో మహిళలకు అందిస్తున్న సేవలు ఏంటనేది బ్యూటీషియన్ సుహాసినిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిర మట్లాడుతూ నేటితరం మహిళలు తమ సౌందర్యం పట్ల ఎంతో ఉపయోగకరంగా భావించే ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను మండలంలోని మహిళలందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మారోజోడు రాంబాబు ,గాదె మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బానోతు రంగమ్మబిక్కు నాయక్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, నాయకులు మినుముల వెంకట్‌రెడ్డి, మహ్మద్ రషీద్, లోనె శ్రవణ్, ఎంఆర్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, రంగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కేంద్ర ప్రభుత్వం బొగ్గుగనుల వేలాన్ని ఆపి, బొగ్గు గనులను నేరుగా సింగరేణికే కెటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. ఆదివారం సీపీఎం మండల కమిటి సమావేశం మండల కేంద్రంలో మండల కమిటిస భ్యుడు వడ్లకొండ సుధాకర్ అద్యక్షతన సమావేం ఏర్పాటుచేయడం జరిగింది. ముఖ్య అతిథిగా రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ రాష్ట్రానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాలా తీయించే విధంగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వేలంపాటను ప్రారంభించిందని మండిపడ్డారు. బొగ్గు బ్లాక్‌లను నేరుగా సింగరేణికి కెటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి కేంద్రంలో బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైధరాబాద్‌లోనే ఈ ప్రక్రియను ప్రారంభించడం ఆందోళనకరమని విమర్శించారు. వేలంపాటను రద్దు చేయాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/గణపురం:**భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000/01లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు కప్పల నర్సయ్య సార్, పుప్పాల రామారావు సార్, సామంతుల వీరయ్య సార్, నాంపల్లి రామ్మోహన్ రాజు సార్ గార్లను ఘనంగా పూర్వవిద్యార్థులు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నారగాని కిషోర్, మామిడి అశోక్, బొచ్చు శంకర్ గండి స్వప్న రావుల విజయ, గోపాల్, రావుల అరుణ, ఇంజపల్లి ప్రవీణ్, ఆరు ముళ్ల ప్రభాకర్, నాగరాజ్ చిరంజీవి, శ్రీధర్, శివ, స్రూజన తిరుమల, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## దామరవాయులో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామెరవాయి గ్రామంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ గ్రామ యువకుడు కార్తీక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని, రక్తదానం చేయడం ప్రతి ఒక్కరు అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి తాడ్వాయి మండలంలోని బిరెల్లి గ్రామం నుండి 10 మంది యూత్ దామెరవాయి నుండి 20 మంది పెద్దలు యూత్ తాడ్వాయి నుండి 2 మొత్తం 32 మంది పాల్గొనడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమానికి హాజరు అయినందుకు దామెరవాయి బీరెల్లి తాడ్వాయి నుండి పాల్గొన్న వారందరికీ మరియు ఇంత మంచి ప్రోగ్రాం చేసిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ బృందానికి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, జ్వాలా ట్రస్ట్ బృందం పాల్గొన్నారు.

## పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు




**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** దొంగతనాల నిర్మూలన కోసం రాత్రి సమయంలో ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో రాత్రి మండల కేంద్రంలోని బస్టాండు ప్రధాన కూడలిల వద్ద పెట్రోలింగ్ నిర్వహించారు. అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించిన అనుమానస్పదంగా కనిపించిన పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. దొంగతనాల నిర్మూలనకు వ్యాపారులు. తమ వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని. సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా దొంగ తనాలు జరగకుండా నిర్మూలించవచ్చని అన్నారు. దొంగతనాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని అనుమానస్పద కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు నిర్మూలించడం కోసం రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

# రైతు రుణమాఫీ చారిత్రక నిర్ణయం

**ప్రజాపక్షం/రాయపర్తి :** రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో ని బస్ స్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీం దర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, పాలకుర్తి సోమేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు తో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో లక్షలాది మంది తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట, నెరవేరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలు చారిత్రాత్మకం,గొప్ప నిర్ణయం అని అన్నారు. భారతదేశంలో ఇంత పెద్ద మొత్తంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకారం అందించలేదని, తెలంగాణప్రభుత్వం మాత్రమే అమలు చేస్తూ రైతు పక్షపాతి గా నిలిచిందనీ అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మందపూరి మహేందర్, ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, భూక్య సమ్మయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఉగా మునిత, పాలకుర్తి సోమనాధ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహమూద్, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు చెరుకూరి నాగేశ్వరరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,రాయపర్తిటౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ నిలయ్యా, మాందాటి సుదర్శన్ రెడ్డి, ఎండి ఉస్మాన్, గుగులోత్ విజయ్, అవుల కేశవ రెడ్డి, ఎండి గౌస్ ఖాన్, గుగులోత్ యాకుబ్, పిరని ప్రవీణ్, కోతి కళ్యాణ్, ఉబ్బనీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని దొంతి గ్రామానికి చెందిన మైనార్టీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, అండగా నిలిచారు జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త. గ్రామానికి చెందిన సాజిదా కూతురు సమీరా వివాహానికి తనవంతు సహాయంగా తన స్వంత డబ్బులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించి ఆసరాగా నిలిచారు. ఈసందర్బంగా జడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ నిత్యం సమాజసేవలో నిమగ్నమయ్యే జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆడపిల్లల వివాహాలకు సహకారం అందించడం గొప్పదన్నారు. సాజిదా కూతురు వివాహానికి సహకారం అందించడం పట్ల దొంతి గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి సత్యనారాయణ, గంగం శ్రీనివాస్ గుప్త శ్రీకాంత్ రెడ్డి, కుమ్మరి కృష్ణ, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**ప్రజపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెల కొంది వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్తలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రంగా రావు చేయించారు. మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, మధుసుధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట రెడ్డి, ఆలయ సిబ్బంది అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేదాలే... మానవ మనుగడకు మూలాలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** వేదాలు మానవ మనుగడకు మూలాలని, దానిని దృష్టిలో పెట్టుకుని వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్రం కృషి చేస్తుందని ఆలయ కమిటీ సభ్యులు, బ్రహ్మశ్రీ యాయవరం రాజశేఖర శర్మ పేర్కొన్నారు. క్షేత్రానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీ శారదా స్మార్త వేద విద్యాలయంలో 22 మంది విద్యార్థులకు ఆదివారం ప్రవేశం కల్పించగా, సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించే క్రమంలో నిష్టాతులైన ఆచార్యులు, సకల వసతులతో కూడిన వేద విద్యాలయాన్ని ఏర్పాటు చేసి గత రెండు దశాబ్దాలుగా వేద విద్యను పంచుతున్నట్లు చెప్పారు. కాగా 22మంది విద్యార్థుల చేరికతో ఆ సంఖ్య ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న వారి సంఖ్య 93కు చేరిందని, ఇప్పటికే వేలాదిమంది వేద విద్యార్థులను తీర్చిదిద్ది ధార్మిక స్థాపనకు, సమాజానికి అందించినట్లు స్పష్టం చేశారు. వర్గల్ వేద విద్యాలయం చక్కటి ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలవాలన్నదే ధ్యేయమన్నారు.

## కుటుంబ సమేతంగా కలెక్టర్



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సామాన్య ప్రజలతో కలిసి ఆదివారం అందరిని ఆశ్చర్యపరిచేలా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో మెదక్ నుంచి ఆర్టీసీ బస్సులో సామాన్య ప్రజలతో నర్సాపూర్ వరకు కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణం చేశారు. నర్సాపూర్ లో బస్సు దిగి తన సొంత వాహనంలో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు. కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో కలిసిబస్సులో ప్రయాణించడంతో అందరూ ఆశ్చర్యపోయారు.

## విద్యార్థుల సమ్మేళనం




**ప్రజాపక్షం/గజ్వేల్:** 2003/ 04 బ్యాచ్ కు చెందిన అహ్మదీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలతో ఉన్న అనుబంధం గుర్తు చేసుకోగా, సరస్వతి విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శంకర్‌రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, లక్ష్మరెడ్డి, లచ్చిరెడ్డి, పరమేష్, నరేష్ పూర్వ విద్యార్థులు రమేష్ గౌడ్, ప్రభాకర, అహ్మద్, సంతోష్ రెడ్డి, నర్సింలు, రాజ్ కుమార్, పింకీ, అనుపమ, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని పాపన్నపేట మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గతంలో రాజశేఖర్ రెడ్డి, కేసిఆర్ కాలంలో ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు అలాగే చేయాలన్నారు. తెల్లరేషన్ కార్డు నిబంధన పెడతారంటూ లీకులు వస్తున్నాయని, అలా పెడితే అర్హులైన రైతులు చాలామంది నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. బేషరతుగా గత ప్రభుత్వాల మాదిరిగా రుణమాఫీ చేయాలన్నారు. అంతేకాకుండా కెసిఆర్ కాలంలో మే నెలలోనే రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేసే వారిని దీంతో రైతులు వ్యవసాయ పనులు చేసుకునేవారని, ప్రస్తుతం జూన్ ముగుస్తున్నప్పటికీ రైతుబంధు నిధులు జమ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వృద్ధాప్య పెన్షన్ సైతం గత రెండు నెలలుగా అందక వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇకనైనా పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న సిఎం

**ప్రజాపక్షం/ కాజీపేట :** వరంగల్ వేదికగా రేవంత్‌రెడ్డి 2022 మే 6న రాహుల్ గాంధీ సమక్షంలో లక్షలాదిమంది తెలంగాణ రైతులకు ఏకకాలంలో రూ,2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ సాకారం కానుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిసిసెల్ రాష్ట్ర సమన్వయకర్త ఇప్ప శ్రీకాంత్ అన్నారు. అదివారం కాజీపేటలోని 47 వ డివిజన్ బోడగుట్టలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొంగల కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసారు. ఈకార్యక్రామానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బిసిసెల్ రాష్ట్ర సమన్వయకర్త ఇప్ప శ్రీకాంత్ చిత్ర పటానికి పాలభిషేకం చేసారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తు.చ తప్పకుండా అమలు చేసి తీరుతుందని, రుణమాఫీతో అన్నదాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్, సిరిల్, మైనార్టీ నాయకుడు మొహ్మద్ బిలాల్, కొమురవెల్లి రమేష్, భూషపాక శ్రీనివాస్, మహ్మద్ అలీమ్, బండారి రాజేందర్, బోడగుట్ట రైతులు గాడివాన సదానందం, ఎడ్ల ఎల్లస్వామి, బొల్లం రాజు, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

**తరిగొప్పుల:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ఆవరణలో కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వగలబోయిన యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ మంత్రివర్గ భేటీలో నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇచ్చిన గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూధన్‌రెడ్డి, బృంగి శివకుమార్, పలుచని రమేష్, జొన్నగోని కిష్టయ్య, దామెర లూక, పండుగ కనకయ్య, కొయ్యడ రాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంబరాలు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి మండలి రైతులకు రుణ మాఫీ చేయాలని తీర్మాణం చేసిన సందర్భంగా సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాధాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు బాణాసంచాలు కాల్చారు.

## వితంతువుల్లో మనోధైర్యం కల్పిస్తున్న బాలవికాస




**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** సమాజంలో వితంతులపై చూపుతున్న వివక్షతను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి కోరారు. ఆదివారం మండలంలోని కట్ర్యాల గ్రామంలో బాలవికాస సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వితంతువుల ఆదరణ దినోత్సవం కార్యక్రమానికి ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వితంతువులు భారీ ర్యాలీ చేపట్టి వితంతువులపై వివక్ష తగదని, వితంతువులను గౌరవించాలని నినాదాలు చేశారు. అనంతరం రాణి మాట్లాడుతూ భర్తను కోల్పోయి ఆవేదనలో వుండే వితంతువులను కొంతమంది చాందసవాదులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచం ఎంతో పురోగతి సాధించిన ఈ ఆధునిక కాలంలో ముఖ్యంగా శుభకార్యాల్లో వితంతువులను దూరం పెడుతున్నారని అన్నారు. వారిని అందరు మహిళ్లలాగే గౌరవం ఉండాలని వారి హక్కుల కోసం బాలవికాస పని చేస్తుందని అన్నారు. చిన్న వయసులో భర్త చనిపోయిన మహిళలను పునర్వివాహం చేసుకోవాలని, అందులో తప్పేమి లేదని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భర్త చనిపోయిన మహిళలు బొట్టు, గాజులు, పూలు తీసేయాల్సిన అవసరం లేదని, పూలు, గాజులు, బొట్టు అందించే కార్యక్రమాలు, ర్యాలీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, అనురాధ, స్వాతి, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.